తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
3 జూలై 2026
పేజీలు - 8



## పోలీసులు అధికారులను గుండెల్లో నిలుపుకుంటారు

- **పూర్వ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**
- **ఘనంగా వీడ్కోలు కార్యక్రమం**

**వరంగల్ బ్యూరో, జూలై 02 (జనం సాక్షి) :** వరంగల్ పోలీసులు తమతో కలిసి పనిచేసిన అధికారులను ఎప్పటికీ గుండెల్లో నిలుపుకుంటారని పూర్వ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహించి, ఇటీవల సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ అయిన సన్ ప్రీత్ సింగ్‌కు గురువారం ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోలీస్ అధికారులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై సన్ ప్రీత్ సింగ్‌ను నిలబెట్టి, పోలీస్ అధికారులు తాళ్లతో ఆ వాహనాన్ని లాగుతూ తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుతూ భావోద్వేగపూరితంగా వీడ్కోలు పలికారు. అనంతరం సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో 15 నెలలపాటు విధులు నిర్వహించిన కాలంలో ప్రతి అధికారి, ప్రతి పోలీస్ మిగతా 10లో..

## గజ్జెల రాంకిషన్ సేవలు అభినందనీయం

- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
- **ఘనంగా రాంకిషన్ పదవీ విరమణ మహోత్సవం**



**వరంగల్ ఈస్ట్, జూలై 02 (జనం సాక్షి) :** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్జీవో) వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట మెడికల్ కాలేజీ పరిపాలనాధికారి, టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ గజ్జెల రాంకిషన్–విజయ దంపతుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన గజ్జెల రాంకిషన్ దంపతులను కలెక్టర్ శాలువాతో సత్కరించి, వారి సుదీర్ఘ ప్రభుత్వ సేవలను కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు అందించిన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, వై వి గణేష్, ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి, రాష్ట్ర మాజీ చైర్మన్ పరిటాల సుబ్బారావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గాజే వేణుగోపాల్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరు రవి మహబూబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ జనగామ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ కాజా ములుగు జిల్లా అధ్యక్షులు పోలరాజు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ ,మెదక్ జిల్లా అధ్యక్షులు నరేందర్ ,హైదరాబాద్ సిటీ అధ్యక్షులు శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యశ్వంత్ ,నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు సుమన్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు లు శ్రీనివాస్ ,వరంగల్ జిల్లా కార్యదర్శి పాలకుర్తి సదానందం, కోశాధికారి కిరణ్ వరంగల్ జేఏసీ మాజీ చైర్మన్ పరిటాలసుబ్బారావు ,టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి, సిటీ అధ్యక్షులు శంకేశి రాజేష్, నర్సంపేట అధ్యక్షులు సురేష్ రెడ్డి ,కార్యదర్శి హర్ష, నెక్కొండ అధ్యక్షులు కృష్ణ రాజేష్ మహేందర్ వర్ధన్నపేట అధ్యక్షులు దేవేందర్ కార్యదర్శి రవికుమార్ రూరల్ అధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి జోసెఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల రాజు వంశీధర్ బాబు రమాదేవి, ఇంద్రసేనారెడ్డి, చిరంజీవి , గణేష్ ,సునీత నాయర్ ,రజిత, శ్రీ జ్యోతి, కృష్ణవేణి, ఇందిరా, రజిత, సతీష్ , అర్జున్ పంచాయతీ కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు కార్యదర్శి సదానందం,, జేఏసీ భాగస్వామ్య సంఘనాయకులు, వారి బంధుమిత్రుల, చిన్ననాటి మిత్రులు గుండేటి నరేంద్ర కుమార్, బయ్య స్వామి, ధూపం సంపత్, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 10 రోజుల్లో కేసు ఛేదన





- **చాకచక్యంతో చోరీ సొత్తు రికవరీ**
- **నిర్మల్ పోలీసుల సత్తా చాటిన ఎస్పీ జానకి షర్మిల**

బాసర, జూలై 02 (జనం సాక్షి) భక్తుల మొక్కులు, అమ్మవారి నగలపై కన్నేసిన చోరీ ముఠాను నిర్మల్ పోలీసులు పట్టుకుని సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ సాహసోపేత దర్యాప్తులో కీలకపాత్ర పోషించిన పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ జానకి షర్మిల, గురువారం ప్రత్యేకంగా అభి నందించారు. గత నెల 22న నిర్మల్ జిల్లా బాసర శ్రీ సరస్వతి దేవి ఆలయంలో చోరీ జరిగిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు కేవలం 10 రోజుల్లోనే కేసును చేధించారు. ఈరోజు జిల్లా పోలీసు కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ జానకి షర్మిల నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న వెండి కిరీటం, ఇతర వస్తువులను మీడియాకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... చోరీ జరిగిన వెంటనే కేసును సీరియస్‌గా తీసుకొని ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్రలోని నాందేడ్ వరకు గాలింపు చర్యలు చేపట్టామన్నారు. గుళ్లలో చోరీలకు పాల్పడే పాత నేరస్తుల డేటా, సాంకేతిక ఆధారాలను జోడించి నిందితులను ట్రాక్ చేశామన్నారు. చివరికి రైలులో పారిపోతుండగా బాసర వద్ద వారిని అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. దర్యాప్తులో గుంటూరుకు చెందిన ఏడుకొండలు, నిజామాబాద్‌కు చెందిన రామకృష్ణ కుట్రపూరితంగా ఆలయంలో చోరీకి పాల్పడినట్లు తేలిందన్నారు. వీరు అమ్మవారి 1.220 కిలోల వెండి కిరీటం, 260 గ్రాముల వెండి పట్టి, హుండీలోని 16 వేల నగదు ఎత్తుకెళ్లారని చెప్పారు. చోరీ సొత్తును కొడమ ఆనంద్ నాందేడ్‌లో అమ్మేందుకు తన వద్ద దాచినట్లు నిందితులు వెల్లడించారన్నారు. వారి నుండి అమ్మ వారి కిరీటం, వెండి పట్టితో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. "అత్యంత సవాల్ తో కూడిన ఈ కేసును చాకచక్యంగా, శాస్త్రీయ పద్ధతి లో 10 రోజుల్లోనే ఛేదించిన సిబ్బంది సేవలను జిల్లా పోలీసు శాఖ గర్వంగా భావిస్తోంది. భక్తుల విశ్వాసాన్ని కాపాడేందుకు మా పోలీసులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారు" అని ఎస్పీ జానకి షర్మిల కొనియాడారు .ఆలయ చోరీ కేసును త్వరితగతిన ఛేదించిన నిర్మల్ జిల్లా పోలీసు బృందం చొరవ, కృషిని స్థానికులు, భక్తులు ప్రశంసిస్తున్నారు.

## అభ్యసన నైపుణ్యాల పెంపునకు కృషి చేయాలి

- **ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**మావల (జనంసాక్షి) :** విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు, తరగతి గదుల్లో వారిని క్రియాశీలకంగా ఉంచేందుకు అధ్యాపకులు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా ఇంటర్మీడియేట్ కార్యాలయంలో ఫిజిక్స్ లెక్చరర్ల కు నిర్వహించిన ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేవలం సిలబస్ పూర్తి చేయడం మాత్రమే కాకుండా, విద్యార్థులకు సబ్జెక్టులపై స్పష్టత వచ్చేలా బోధనా పద్ధతులలో మార్పులు తీసుకురావాలని సూచించారు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడంతో పాటు, అధ్యాపకులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరచుకోవాలని సూచించారు. కళాశాలల్లో నూతన పాఠ్యపుస్తకాల లభ్యతను పరిశీలించి, ఎక్కడైనా కొరత ఉంటే వెంటనే ప్రిన్సిపాల్, డి.ఐ.ఈ.ఓ ల దృష్టికి తీసుకువెళ్లి నివారించాలన్నారు. సైన్స్ సబ్జెక్టులలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వినియోగాన్ని పెంచాలని, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా లభించే విద్యా విషయాలను తరగతి గదుల్లో ప్రాక్టీస్ చేయించాలని సూచించారు.

విద్యార్థుల ప్రగతిని అంచనా వేసేందుకు ప్రతిరోజూ హోంవర్క్ ఇవ్వాలని, తరగతిలో వెనుకబడిన లేదా 'టీచర్ సపోర్టెడ్' విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు తొలుత సులువైన ప్రశ్నలు, ఆపై మధ్యస్థ, కఠినమైన ప్రశ్నలతో సాధన చేయించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైనందున, ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా నెలవారీ సమీక్షలు, ఈ విద్యాసంవత్సరంలో 3 లేదా 4 కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖ అధికారి జాదవ్ గణేష్ కుమార్, జిల్లా అకడమిక్ కమిటీ సభ్యులు సూరజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రమాకాంత్, తిరుపతి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఇతర జూనియర్ లెక్చరర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ ,జులై 3 ,(జనం సాక్షి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 53వ డివిజన్ పరిధిలోని లష్కర్ నగర్ సింగారం, గోపాల్పూర్ జంక్షన్ ప్రాంతాల్లో సుమారు రూ. 2.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వాల హయాంలో ఒక్కో డివిజన్‌కు నామమాత్రంగా నిధులు కేటాయించేవారని, ప్రస్తుతం ఒక్కో డివిజన్‌కు రూ. 10 కోట్ల నుంచి రూ. 20 కోట్ల వరకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రేషన్ కార్డులు, పెన్షన్లు లేదా ఇతర ప్రభుత్వ పథకాల కోసం ఎవరైనా రాజకీయ నాయకులు లేదా అధికారులు డబ్బులు అడిగితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పేదలకు సంబంధించిన ప్రతి పథకం ఉచితమేనని, మధ్యవర్తులు లేకుండా లబ్ధిదారుల చేతికే నేరుగా ప్రయోజనాలు చేరే విధంగా వ్యవస్థను అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిపై చర్చకు తాము ఎప్పుడూ సిద్ధమేనని, కానీ ఆధారాలు లేకుండా విమర్శలు చేయడం సరికాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే భూసేకరణ కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి కేంద్ర ప్రభుత్వానికి భూమి అప్పగించిందని, అయినప్పటికీ కేంద్రం విమానాశ్రయ అభివృద్ధిని వేగవంతం చేయలేదని విమర్శించారు. బిజెపి ,బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధిపై చర్చించకుండా అనవసర రాజకీయ విమర్శలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎవరు అభివృద్ధి చేశారో, ఎవరు కేవలం విమర్శలు చేస్తున్నారో ప్రజలే నిర్ణయిస్తారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు అనంతరం స్థానికంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని సంబధిత కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలి

## ఆత్మకూరు మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ పిలుపు



**ఆత్మకూర్ జూలై 2 (జనం సాక్షి):** ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కూడా ఘనంగా జరుపుకోవాలని ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదిగల హక్కుల సాధన కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎన్నో సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేశారని, ఆయన నాయకత్వంలో జరిగిన ఉద్యమాల ఫలితంగానే రిజర్వేషన్ల వర్గీకరణ అంశం దేశవ్యాప్తంగా చర్చకు వచ్చిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ స్థాపించి 32 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి కార్యకర్త ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూరు టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన

- ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా ఐజేయు సంఘం కోశాధికారి బిజ్జాల వెంకటరమణ



**తొర్రూరు ,జూలై 2 (జనం సాక్షి):** తొర్రూరు డివిజన్ కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా ఐజేయు సంఘం కోశాధికారి బిజ్జాల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో అత్యధిక సభ్యత్వాలు కలిగిన జర్నలిస్టు సంఘం ఐజేయు కాగా, రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వాలతో టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం కొనసాగుతోందని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, సమస్యల పరిష్కారానికి సంఘం కట్టుబడి పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొని సంఘం సభ్యత్వాన్ని స్వీకరించారు.

# విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి



**కుబీర్, జులై 02, (జనంసాక్షి):** కుబీర్ మండలంలోని జాంగాం గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై రెండు గేదెలు మృతి చెందాయి. స్థానిక రైతులు సలీం, ఖదీర్‌లకు చెందిన గేదెలు గురువారం పొలాల్లో మేత మేస్తుండగా, అక్కడ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి. తమ జీవనాధారమైన గేదెలు చనిపోవడంతో రైతులు ఆవేదన చెందారు. మరణించిన గేదెల విలువ సుమారు రూ. 60 వేల వరకు ఉంటుందని వారు తెలిపారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించి, తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

# అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా ఎమ్మెల్యే నాయిని కృషి



**హనుమకొండ, జులై 3 ,(జనం సాక్షి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 7వ డివిజన్ పరిధిలోని కంచరకుంట ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు చేపట్టిన ఈ పర్యటనలో ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారి ఆర్థిక పరిస్థితులు, నివాస స్థితిగతులు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవల అందుబాటు వంటి అంశాలపై స్వయంగా వివరాలు తెలుసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటన సందర్భంగా అనేక కుటుంబాలకు ఇంటి స్థలం ఉన్నప్పటికీ సొంత ఇల్లు లేక శిథిలావస్థలో నివసిస్తున్నారని,ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక చాలామంది వెనుకబడిపోయారని ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది. అర్హులైన అనేక కుటుంబాలకు ఇప్పటికీ రేషన్ కార్డు దరఖాస్తులు చేసుకోకపోవడం , మరికొందరు అవగాహన లేక ఆసరా, వృద్ధాప్య, వితంతు తదితర సామాజిక భద్రతా పెన్షన్లకు దరఖాస్తు చేసుకోకపోవడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, గృహ నిర్మాణ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో కంచరకుంట ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఇంటికి అధికారులు స్వయంగా వెళ్లి కుటుంబాల వివరాలు నమోదు చేయాలని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అర్హులైన ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాల నుంచి దూరం కాకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు. కంచరకుంట ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వార్డు బాధ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**ఖానాపూర్ జూలై 02 (జనం సాక్షి)** ఖానాపూర్–తర్లపాడు, ఖానాపూర్–బెల్లాల్ రోడ్డు విస్తరణ, పునరుద్ధరణ, తహసిల్దార్ కార్యాలయాల నిర్మాణాల పనుల నిధుల కోసం కృషిచేసిన ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో పాటు ముఖ్యమంత్రి, ఇన్చార్జి మంత్రి, రోడ్డు రవాణా శాఖ మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జంగిలి శంకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యేని కృషిచేసి నిధులను మంజూరు చేయిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పనితీరు పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ దృఢ సంకల్పంతో ప్రయత్నం చేసి నివృత్తి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు రాజుర సత్యం, డిసిసి అధికార ప్రతినిధి ధోనికేని దయానంద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు గొర్రె గంగాధర్, సర్పంచ్ ల సంఘం మండల శాఖ అధ్యక్షుడు రాజు నాయక్, మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడి పిల్లల చదువు....!

- భోజేర్పు ప్రాథమికోన్నత పాఠశాలలో చేర్పించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు.
- పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయుడు లొల్లాటి రమేష్.
- తాను పనిచేస్తున్న పాఠశాలలోనే విద్యాబుద్ధులు.



**చెన్నారావుపేట, జూలై 2 ( జనం సాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పిల్లలు దాదాపు కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతారు. వేల రూపాయల ఫీజులు చెల్లించైనా తమ పిల్లలకు నాణ్యమైన విద్యాబుద్ధులను చెప్పిస్తారు. కానీ ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అలా కాకుండా భిన్నంగా తన పిల్లలను తాను పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి విద్యాబుద్ధులను నేర్పిస్తున్నాడు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని భోజేర్పు ప్రాథమికోన్నత పాఠశాలలో లొల్లాటి రమేష్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఇతని స్వగ్రామం దుగ్గొండి మండలం మహమ్మదాపురం గ్రామం. తనకు ఇద్దరు కుమారులు వేదాన్స్ చరణ్, ఆయాన్స్ చరణ్. గత ఏడాది వరకు నర్సంపేట లోని శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలలో చదివించాడు. ప్రైవేటు పాఠశాలల్లో వేల రూపాయల ఫీజులను చెల్లించి చదివించడం దేనికి మన ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేటుకు దీటుగా నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నాం కదా అని ఆలోచించాడు కాబోలు ఆ ఉపాధ్యాయుడు. ఈ ఏడాది వేదాన్స్ చరణ్‌ను 5వ తరగతిలో, ఆయాన్స్ చరణ్ ను 3వ తరగతిలో అడ్మిషన్ తీసుకొని చేర్పించాడు. అంతేకాక ప్రతిరోజు మహమ్మదాపురం గ్రామం నుండి తనతో పాటు ఉదయం పాఠశాలకు తీసుకువస్తూ తోటి ఉపాధ్యాయులతో కలిసి తాను తన పిల్లలకు తరగతి గదులలో విద్యాబుద్ధులను నేర్పిస్తున్నాడు. తిరిగి సాయంత్రం తనతో పాటే తన ఇద్దరు పిల్లలను ఇంటికి తీసుకు వెళుతున్నాడు. దీంతో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు లొల్లాటి రమేష్ ను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పలువురు అభినందిస్తున్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలకు పంపించకుండా తాను పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలకు తీసుకువస్తూ విద్యాబుద్ధులను నేర్పిస్తున్న ఉపాధ్యాయుడు రమేష్ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనను ప్రభుత్వ ఉపాధ్యాయులు అందిస్తున్నారన్న నమ్మకాన్ని నిలబెట్టాడు. ఇలా అందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచిస్తే విద్యా వ్యవస్థ బాగుపడుతుంది కావచ్చు. అయినా హాట్సాఫ్ రమేష్ సార్.

# బస్సు ధ్వంసం కేసు కొట్టివేత




**పాలకుర్తి జూలై 02 (జనంసాక్షి)** ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ ప్రతిపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో నమోదైన బస్సు ధ్వంసం కేసును గురువారం కోర్టు కొట్టివేసింది. దివంగత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు నాయకత్వంలో 2015 అక్టోబర్ 10న పాలకుర్తి గుడివాడ చౌరస్తాలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ధర్నా సందర్భంగా ఆర్టీసీ బస్సు పై ఆందోళనకారులు దాడులు చేయడంతో బస్సు ధ్వంసం అయింది. దీంతో బస్సు డ్రైవర్ కొత్తపల్లి రవీందర్ ఫిర్యాదు మేరకు పాలకుర్తి ఎస్ఐ ఉస్మాన్ షరీఫ్ కేసు నమోదు చేశారు.మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావుతో పాటు కాంగ్రెస్ మండల నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి. పోగు శ్రీనివాస్, బన్నెపాక గణేష్. చిలువేరు కృష్ణమూర్తి, కారుపోతుల శ్రీనివాస్, కోట వెంకటేశ్వర్లు, సలేంద్ర వెంకన్న, పసునూరి నవీన్, గుగ్గిళ్ల ఆదినారా యణ, ధరావత్ బాలు, ఎండి సలీం,గుగులోతు కిషన్ నాయక్ లపై కేసు నమోదు అయింది. 2015 నుంచి ఇప్పటివరకు వివిధ కోర్టులో విచారణ జరగగా ఈ రోజు హనుమకొండ కోర్టులో కేసును కొట్టివేశారు.దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు భారీ ఊరట లభించింది. కేసు నమోదైన వారిలో మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు, కోట వెంకటేశ్వర్లు మృతి చెందారు.

# ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్య

**ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 02(జనంసాక్షి ):** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు గురువారం టిడబ్ల్యు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఆసిఫాబాద్ ను సందర్శించి పదో తరగతి విద్యార్థులకు ప్రేరణాత్మక (మోటివేషన్) తరగతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉన్నత విద్య, కెరీర్ ప్రణాళిక, లక్ష్య సాధన, పోటీ పరీక్షలు,భవిష్యత్తులో అందుబాటులో ఉన్న వివిధ అవకాశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదో తరగతి పూర్తయిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ చదువును మధ్యలో నిలిపివేయవద్దని సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య, సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి కోర్సులు, ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలు తదితర రంగాల్లో ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో కృషి చేస్తూ విద్య ద్వారానే తన భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు వొకాబ్యులరీ ఆధారిత పదాల ఆటలను నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని ఆంగ్ల పదసంపదను పెంపొందించుకోవడంతో పాటు నేర్చుకునే ప్రక్రియను ఆనందదాయకంగా మార్చుకున్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి ఆసిఫాబాద్‌లోని యువజన శిక్షణ కేంద్రం (వైటీసీ)ను సందర్శించి శిక్షణ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. శిక్షణ పొందుతున్న యువతతో మాట్లాడి, ప్రభుత్వం కల్పిస్తున్న నైపుణ్యాభివృద్ధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి, స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. కేంద్రంలో అందిస్తున్న శిక్షణ నాణ్యత, హాజరు, సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, యువజన శిక్షణ కేంద్రం అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా చూడాలి

**ఖానాపూర్ ఎంపిడిఓ రాధా రాథోడ్**



**ఖానాపూర్ రూరల్ 2 జూలై (జనం సాక్షి):** వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా చూడాలి అని ఖానాపూర్ ఎంపిడిఓ రాధా రాథోడ్ అన్నారు. గురువారం గోసంపల్లె,పాత ఎల్లపూర్,గోడల పంపు గ్రామాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు త్వరితగిన పూర్తి చేసుకోవాలని ఆమె లబ్ధిదారులకు సూచించారు. అనంతరం ఆయా గ్రామపంచాయతీలోని రికార్డులను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ ,బయోటిక్స్ ,ఫాగింగ్ మిషన్,సిద్ధంగా ఉంచుకొని,నీటి నిలువ ఉన్న చోట ఆయిల్ బాల్స్,వేసి పారిశుధ్యం లో ఎలాంటి అలసత్వం వహించోదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భగ్గుమంటున్న కోడి గుడ్లు.. చికెన్, కూరగాయల ధరలు



**గుడిహత్నూర్, జూలై 2 (జనం సాక్షి):** వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా కోడి గుడ్లు, చికెన్, కూరగాయల ధరలు పెరగడంతో మార్కెట్‌కు వచ్చే వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కోడి గుడ్ల ధరలు మార్కెట్లో 8 రూపాయల పెరగడంతో హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీల నిర్వహణ వ్యయాలు కూడా పెరిగాయి. మరోవైపు చికెన్ ధరలు320 కి స్కిన్ లెస్ కిలోకు గణనీయంగా పెరగడంతో మాంసాహార ప్రియులు కొనుగోళ్లను తగ్గిస్తున్నారు. ఆదిలాబాద్ కూరగాయల మార్కెట్లో కూరగాయల ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. కూరగాయల మార్కెట్‌లో కిలో టమాటా 50, ఉల్లిపాయ30, పచ్చిమిర్చి120, బీన్స్, బెండకాయ80, దొండకాయ80 , బీరకాయ100, క్యారెట్ వంటి పలు రకాల కూరగాయల ధరలు పెరగడంతో గృహిణులు ఇంటి బడ్జెట్‌ను సర్దుబాటు చేసుకోవడం కష్టంగా మారిందన్నారు. కిలో తీసుకునే బదులు 500 గ్రా మ్స్, 250 గ్రాములు మాత్రమే తీసుకుంటున్నట్లు తెలిపారు వర్షాల కారణంగా పంటల దిగుబడి తగ్గడం, రవాణా వ్యయాలు పెరగడం, మార్కెట్‌కు సరఫరా తగ్గడం వల్లే ధరలు పెరిగినట్లు వ్యాపారులు తెలిపారు. మరోవైపు వినియోగదారులు అవసరమైనంత మేరకే కొనుగోళ్లు చేస్తున్నట్లు వెల్లడించారు. మరియు వినియోగదారులు మాట్లాడుతూ గత నెలలో ఇప్పటికి ధరలు రెండింతలు పెరిగినట్లు వినియోగదారులు తెలిపారు. ధరల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి, మార్కెట్‌లో సరఫరాను పెంచాలని ప్రజలు కోరుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గితేనే సామాన్యులకు ఊరట లభిస్తుందని అభిప్రాయపడుతున్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి



**భీమిని జూలై 2 జనం సాక్షి** మంచిర్యాల జిల్లా భీమిని మండలం బిట్టురుపల్లి గ్రామపంచాయతీ లోని రాంపూర్ గ్రామానికి చెందిన గంధం లహనయ్య 55 గురువారం ఉదయం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు లహనయ్య రోజువారి పనిలో భాగంగా ఉదయం పనికి వెళ్లి ఎంబడి లహనయ్య ఇంటి వద్ద పనిచేస్తున్న క్రమంలో అక్కడ రాడ్ కటింగ్ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ వైరు ను గమనించకుండా పార తీసుకోవడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో చేతికి తగలడంతో విద్యుత్ ఘాతానికి గురయ్యాడనీ. పక్కనే ఉన్న వాళ్ళు గమనించి కాపాడే ప్రయత్నం చేసి మృతుని హుటాహుటిన ఆటోలో బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి మృతి చెందాడని తెలపడంతో .పోలీసులకు మృతుని భార్య అమ్మక్క ఫిర్యాదు చేశారని ఫిర్యాదు మేరకు శవపంచనామా చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు మృతునికి ముగ్గురు కుమార్తెలు కాగా ఇరువురికి వివాహలయ్యాయని ఒక కూతురు చదువుకుంటుందని తెలిపారు.

# వెలుమలపల్లి ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభం

- జిల్లా విద్యాధికారి రవీందర్ • పూర్వ విద్యార్థులు, ఎంఈఓ కృషితో సరికొత్త శోభ!

**మల్హర్, జూలై 02( జనం సాక్షి)** భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలంలోని యూపీఎస్ వెలుమలపల్లి ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాధికారి రవీందర్ గురువారం ఘనంగా పునఃప్రారంబించారు. విద్యార్థులు లేక, శిథిలావస్థకు చేరి మూతబడిన ఈ బడిని తెరిచేందుకు పూర్వ విద్యార్థులు చేసిన కృషితో ఎంఈఓ లక్ష్మణ్ బాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు, గ్రామస్థుల సహకారంతో స్కూల్ ఆవరణను శుభ్రం చేయించారు. జిల్లా విద్యాధికారి (డీఈఓ) రవీందర్ తక్షణమే స్పందించి పాఠశాల పునఃప్రారంభానికి టెక్నికల్ పరంగా అవసరమైన అన్ని అనుమతులను మంజూరు చేశారు.పాఠశాల ప్రారంభమైన మొదటి రోజే విద్యార్థుల చదువులకు ఇబ్బంది లేకుండా ఇద్దరు ఉపాధ్యాయులను నియమించారు. భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య పెరిగితే మరో ఇద్దరు టీచర్లను ఇక్కడికే ప్రమోట్ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులందరికీ ఉచితంగా యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తామని స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బండి స్వామి, మాజీ సర్పంచ్ మల్కా మోహన్‌రావు, కాంప్లెక్స్ హెచ్ఎం తిరుపతి, ఏఎంఓ విజయ్‌పాల్ రెడ్డి, హెచ్ఎం గంగరాజు, సీఆర్పీలు, గ్రామస్థులు మరియు పూర్వ విద్యార్థులు రాగం అనీల్, బూడిద సతీష్, సంతోష్, ప్రశాంత్ , గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం

## సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు



**బచ్చన్నపేట జూలై 2 ( జనం సాక్షి):** నేటి తరంలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తులో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని బచ్చన్నపేట మండలం పడమటి కేశపూర్ గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు అన్నారు. గురువారం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో వంటశాలలో గ్యాస్ పోయ్. కంప్యూటర్ ప్రారంభించిన అనంతరం విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి, మండల విద్యాధికారి ఇర్రి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ తాడెం నరేందర్, వార్డు మెంబర్ బాలమణి, బిఓలు గ్రామస్థులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

- అంబేద్కర్ భవన నిర్మాణంలో జాప్యం తగదు
- బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపెల్లి క్రాంతి కుమార్

**శాయంపేట, జులై 2 (జనం సాక్షి)** శాయంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇచ్చిన హామీ వెంటనే నిలబెట్టుకోవాలని బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మారపెల్లి క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. శాయంపేట మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ శాయంపేట రైతు వేదిక పక్కనున్న ప్రభుత్వ స్థలంలో వివిధ సందర్భాలలో అంబేద్కర్ భవనం ఏర్పాటు చేస్తామని అందుకు సంబంధించిన ఏర్పాట్లు త్వరగా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే గతంలో చెప్పారని అన్నారు. నెలలు గడుస్తున్న హామీపై ఎలాంటి పురోగతి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే భవన నిర్మాణం చేపట్టాలని, అందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు చొరవ తీసుకోవాలని



కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్, ఉపాధ్యక్షుడు మారపల్లి విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు మారపల్లి సుధాకర్ , దళిత సంఘం జిల్లా నాయకులు అరికిల్ల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కలిసిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్ బ్యూరో, జూలై 02 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలుపై విస్తృతంగా చర్చించారు. పోలీసు, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరాన్ని ఇరువురు అధికారులు ప్రస్తావించారు. అదేవిధంగా రానున్న పండుగలు, ప్రత్యేక ప్రభుత్వ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ముందస్తు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, శాంతిభద్రతల అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో సుస్థిర పరిపాలన అందించేందుకు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు.

# డా. నీలిమ వేణుగోపాలకృష్ణ దంపతులకు ఘన సన్మానం

**నిర్మల్: జూలై 02, (జనంసాక్షి).** జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా డయాగ్నొస్టిక్ అసోసియేషన్ వారు ప్రముఖ వైద్యులు డా. నీలిమ, డా. వేణుగోపాలకృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. డా. వేణుగోపాలకృష్ణ ఖానాపూర్, ఉట్నూర్, ఆదిలాబాద్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సూపరింటెండెంట్‌గా సేవలందించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించారు. ఆయన విశిష్ట సేవలను గుర్తించి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. ప్రస్తుతం నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం.డి. వైద్య విద్యలో సేవలందిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. ఈ సందర్భంగా డా. నీలిమ, డా. వేణుగోపాలకృష్ణ దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, ఐఎంఏ నిర్మల్ చైర్మన్



డా. చక్రధర్, అధ్యక్షుడు డా. మురళీధర్, రాష్ట్ర సభ్యులు డా. దామోదర్ రాములు, డా. రమేష్, డా. రవి, ఎన్‌డీఏ సభ్యులు సంతోష్, నేరెళ్ల హనుమంతు, నీలిమ హాస్పిటల్ సిబ్బంది ఉదయ్, విఠల్, మహేష్, రాము, గీత తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# పీలి రాజేందర్ యాదవ్‌కు ఘన సన్మానం



**కడెం: జూలై 02 (జనం సాక్షి)** కడెం మండల ఫామ్ ఆయిల్ రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామానికి చెందిన పీలి రాజేందర్ యాదవ్ ను గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు గురువారం రోజున శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ... రైతులకు సంబంధిత ఏలాంటి సమస్యలు ఉన్న వాటి వెంట నేనుంటానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట్ గ్రామ మాజీ వీడిసి చైర్మన్ రత్నాల రాజేష్,సంగం చంద్రశేఖర్ పటేల్, డగ రాజశేఖర్, పీలి రాజకుమార్, కుక్కారి కారి నందు, మాసం మహేష్, దాసరి రాజేష్, తదితరులు గ్రస్తులు ఉన్నారు.

# బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మసూద్

**బచ్చన్నపేట జూలై 02(జనం సాక్షి);** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా బుధవారం రోజున టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు లకావత్ ధన్వంతి కాంగ్రెస్ మండల అధ్యక్షుగా మహమ్మద్ మసూద్ ను నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియమాకానికి సహకరించిన డిసిసి అధ్యక్షులు లకావత్ ధన్వంతి కి నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి. సహకరించిన జిల్లా. మండల. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో మండల అభివృద్ధి కోసం కార్యకర్తల కోసం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మండల బాధ్యతలు అప్పజెప్పిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.



## రైతులకు కపాస్ క్రాంతి మిషన్లో భాగంగా పత్తి విత్తనాలను పంపిణీ చేసిన వ్యవసాయ శాఖ



భీమిని జూలై 2 జనం సాక్షి. కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు రకం పత్తి విత్తనాలు అందించి రైతులకు లాభం చేకూర్చాలని ఉద్దేశంతో జాతీయ వ్యవసాయ భద్రతా పోషణ మిషన్ ఏర్పాటుచేసింది. కపాస్ కాంతి పత్తి ఉత్పాద కమిషన్ ద్వారా రైతులకు ఎకరానికి 6 పత్తి ప్యాకెట్లను అందిస్తుంది దీనిలో భాగంగా భీమిని మండలంలోని 12 గ్రామ పంచాయతీలోని రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు సుప్రజ మరియు శ్రీనివాస్ లో గురువారం రైతులకు పత్తి విత్తనాలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు మేలు రకమైన పత్తి విత్తనాలు అందించి పంట దిగుబడిని పెంచాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిందని దీని ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తప్పకుండా రైతులు ఈ పత్తి విత్తనాలను తీసుకెళ్లి వితుకోవాలని వెతుకున్న తర్వాత తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## తాటిపల్లి గ్రామంలో బంజారా దొడ్డి ఏర్పాటు



**కౌటాల జూలై 02 (జనం సాక్షి )** రైతులు పడుతున్న ఇబ్బందుల దృష్ట తాటిపల్లి గ్రామ పంచాయతీ లో బంజారా దొడ్డి ఏర్పాటు చేసినట్టు సర్పంచ్ తెలిపారు.గ్రామంలో బంజారా దొడ్డి లేక రైతులు వేసిన పంట పొలాల్లో పశువులు,ఎద్దులు, గేదెలు దూరి పంటలు నష్టం కలిగిస్తున్న సమయంలో ఇలాంటి ఏర్పాట్లు చేయడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పంట పొలాల్లో మేత కోసం ఆవులు, గేదెలను విడిచి పెట్టకుండా జాగ్రత్తలు తీసుకొని రైతులకు సహకరించాలని సూచించారు.గ్రామ పంచాయతీ నిధుల నుండి నిర్మాణం పూర్తి చేసినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్ దొంగ్రే కేశవ్ రావ్,వార్డు సభ్యులు అలోనే విలాష్, తిరుపతి, అవినాష్, భగవాన్, గణేష్,గ్రామ పెద్దలు ఏల్ములే దత్తు, సందీప్ పాల్గొన్నారు.

## బిఎల్ఎలు కీలకపాత్ర పోషించాలి

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్




**రామకృష్ణాపూర్, జులై 02(జనంసాక్షి):** సర్ కార్యక్రమంలో బిఎల్ఎలు కీలకపాత్ర పోషించాలని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. తెలంగాణ ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ పై పట్టణంలోని బాల్క సుమన్ నివాసంలో నియోజకవర్గంలోని పార్టీ బిఎల్ఏ లకు బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జ్ సతీష్ గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ ప్రతి బూత్ లోని ఏజెంట్ బిఎల్ఓ లతో కలిసి సమన్వయంగా పనిచేయాలని సూచించారు. అలాగే బూత్ లెవల్ లో ఉన్న ప్రతి ఓటర్ వివరాలను సమర్థవంతంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఏజెంట్లతోపాటు పార్టీ శ్రేణులు ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్, మండల, పట్టణ అధ్యక్షులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ సేవలకు తహసీల్దార్ కమల్ సింగ్కు సన్మానం



**కుంటాల, జూన్ 02 (జనం సాక్షి):** కుంటాల మండల తహసీల్దార్ ఆడే కమల్ సింగ్, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేసిన సేవలకు గుర్తింపుగా బీజేపీ నాయకులు ఆయనకు ఘన సన్మానం చేశారు. మండలంలోని ౹ాూజూ, ×ఖూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి, మక్కలు, జొన్నల కొనుగోలు కేంద్రాల్లో రైతుల పంటను సకాలంలో సేకరించి, రైస్ మిల్లులకు సకాలంలో తరలించేలా తహసీల్దార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారని నాయకులు కొనియాడారు. ఈ ప్రక్రియలో రైతులకు చెల్లించాల్సిన నగదు సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేసిన కమల్ సింగ్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ నాయకులు పసుల నవీన్, సింధే దత్తు పటేల్ తదితరులు పాల్గొన్నారు. వారు తహసీల్దార్ ఆడే కమల్ సింగ్ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేసే అధికారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. రైతులకు అండగా నిలిచిన తహసీల్దార్ కమల్ సింగ్ సేవలను పలువురు రైతులు ప్రశంసించారు.

## జూలై 10న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి




**హనుమకొండ ప్రతినిధి జులై 2 (జనం సాక్షి)** : తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి, హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు, స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, విద్యార్థుల భద్రత వంటి అనేక సమస్యలు పేరుకుపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని వామపక్ష విద్యార్థి సంఘాల జిల్లా కమిటీలు విమర్శించాయి. తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ జూలై 10వ తేదీన కెజీ నుండి పిజి వరకు విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నామని ఈ బంద్ కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రజలు, తల్లిదండ్రులు, మేధావులు సహకరించి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్ హన్మకొండ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్,ఏఐఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి మాస్ సావిత్రి, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి బొక్క నరసింహ రావు, జిల్లా కార్యదర్శి మర్రి మహేష్,ఏఐఎస్ బి జిల్లా కన్వీనర్ సతీష్,ఏఐడిఎస్ఓ జిల్లా కార్యదర్శి వెంకటేష్ ,ఐఎఎస్ బీ జిల్లా నాయకులు ఎండి మెజిత్ లు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని, విద్యార్థుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజాతంత్ర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వహించనున్నట్లు. ఈ బంద్‌కు రాష్ట్రంలోని విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బంద్ పోస్టర్లు ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, ఏఐఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి మాస్ సావిత్రి, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి బొక్క నరసింహ రావు, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఏఐడిఎస్ఓ జిల్లా కార్యదర్శి వెంకటేష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, శ్రీపతి వినయ్, అజయ్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, జస్వంత్, అజయ్ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గుడి నిర్మాణానికై భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్



**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 02 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించబోతున్న బీరప్ప గుడి నిర్మా ణానికై మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ గురువారం రోజున భూమిపూజ చేశారు. ఈసందర్భంగా చైర్మన్ వినయ్ కుమార్ మాట్లాడు తూ గుడి నిర్మాణానికి తన వంతు సహాయ సహ కారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ నీల రాజమ్మ గట్టయ్య, కౌన్సిలర్ లు పొన్న రవి, తోకల అనూష రాజు, పొన్నం రాజయ్య, కురుమ సంఘం కమిటీ సభ్యులు కామల్ల కృష్ణ, అమరాజ్ రాజయ్య, గుంటి రాజయ్య,కమిటీ సభ్యులు,కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా

## కలిసిన సీఐ డి. మల్లేష్



**చిట్యాల, జులై 02(జనంసాక్షి )** :జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జే. జీవన్ కుమార్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలసిన చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. మల్లేష్.ఈ సందర్భంగా నూతన ప్రధాన న్యాయమూర్తికి సీఐ డి. మల్లేష్ ఒక మొక్కను అందించి, జిల్లాలోకి వారికి ఘన స్వాగతం పలికారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం..

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్



**చెన్నరావుపేట, జూలై 2 ( జనం సాక్షి):** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ అన్నారు. గురువారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మహిళ సమాఖ్య భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అలాగే బాపు నగర్ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్ళకు ముగ్గు పోసి భూమి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మహిళ సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రూ. 10 లక్షలతో మహిళ సమాఖ్య భవనానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంజూరు ఇచ్చారని తెలిపారు. పేద ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలని వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్దిదారులు దప్పు వీరన్న, భూక్య క్రాంతిల ఇళ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మురహరి రవి, సర్పంచులు దార రంజిత్, మాలోతు రాంచంద్రు నాయక్, ఏఈ ఉదయ్ కుమార్, ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మాజీ సర్పంచ్ సిద్దన మల్లేశం, బండి బాలరాజు, నాయకులు దారావత్ రాములు, వివో సంఘం అధ్యక్షురాలు శ్రీలత, మాజీ అధ్యక్షురాలు శిరీష, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాదావత్ రాజు, రవి నాయక్, మురహరి రవి, మాజీ ఉప సర్పంచ్ లింగ స్వామి, వార్డు సభ్యులు అమ్మ రాశి మహేందర్, రాజు, మురహరి మమత, సునిత వెంకన్న, దప్పు వీర, భద్రు, ప్రభు దాస్, మోహన్, రెడ్యా, వెంకటేష్, హటియా, సురేష్, బాల, రవి, నరేష్, రేవతి, దామోదర్, అరవింద్, ఐత తిరుపతి, పల్లకొండ నర్సయ్య, రామ్మోహన్, సిపి రమ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల బస్సులు గ్రామానికి రావద్దు...

### లింగగిరిలో ప్రైవేటు పాఠశాలల బస్సుల అడ్డగింత




**చెన్నారావుపేట, జూలై 2( జనం సాక్షి):** ప్రైవేటు పాఠశాలల బస్సులు గ్రామానికి రావద్దని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకే విద్యార్థులను పంపిస్తామని అంటున్నారు లింగగిరి గ్రామస్తులు. గురువారం లింగగిరి గ్రామానికి వచ్చిన ప్రైవేటు పాఠశాలల బస్సులను రెండవ రోజు గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కలిసి అడ్డుకున్నారు. గ్రామంలోకి ప్రైవేటు పాఠశాలల బస్సులు రావద్దని బస్సు డ్రైవర్లకు సూచించారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోకి విద్యార్థులను పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పడిదం కట్ట స్వామి, వార్డు సభ్యులు కడగండ్ల యాకయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి

- నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ ఆక్ట్ నమోదు చెయ్యాలి.
- తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి ఊట్కూరి రాములు



**జనం సాక్షి ఎల్కతుర్తి 2జూలై** భారీగా పెరిగిన ఎరువులు మరియు పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని తెలంగాణ రైతు సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పంటల బీమా పథకాన్ని అమలు చేసి యూరియా యాప్ ను తొలగించి షాపుల్లో ప్రత్యేకంగా దొరికే విధానాన్ని ప్రభుత్వం కల్పించాలని అన్నార.ు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనసు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన అన్నారు వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలను నమ్మే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని అలాగే పంటల బీమా పథకాన్ని అమలు చేసి విపత్తు పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల నీ ఈ సందర్భంగా మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారు ఫెర్టిలైజర్ పెట్టి సీడ్స్ దుకాణంలో రసీదులను తప్పకుండా రైతులు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టేముక్కుల మనోహర్రావు మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు ఇంజాల పోచయ్య పిన్ రెడ్డి మోహన్ రెడ్డి బోయినపల్లి స్వామి రావు తదితరులు పాల్గొన్నారు

# సర్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకుల అవగాహన

- అర్హులైన ప్రతి ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలి.
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు ఓటర్లకు అవగాహన.



**మహాదేవపూర్: జూన్2 (జనంసాక్షి).** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ సర్ కార్యక్రమంలో మహాదేవపూర్ లోని 179 వబూత్ రిధిలో గ్రామాల్లోని పోలింగ్ బూతుల్లో జరుగుతున్న ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాన్ని పరిశీలించి బిఎల్ ఓ.బిఎల్ ఎ లకు పలు సూచనలు చేసినారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని తప్పులు లేని జాబితాను రూపొందించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం ఆశోక్.గుడాల శ్రీనివాస్.మైనార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు ఆస్రార్ ఖురేష్.నాయకులు బుర్రిశివరాజు. సంతోష్ పాల్గొన్నారు..

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**(పలిమేల జూలై 2 జనం సాక్షి )** పలిమేల మండలం సర్వాయిపేట గ్రామంలోని సప్పిడి రజిత పెగ్నెన్సీ గత కొన్ని రోజుల క్రితం డెలివరీ కోసం వరంగల్ హాస్పిటల్ కు వెళ్ళగ ఒక పాపకు జన్మనిచ్చి జ్వరం పాస్మాలతో బాధ పడుతు మృతి చెందారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పలిమెల మండలం యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్ దశ దిన కర్మకు హాజరై మృతి చెందిన సప్పిడి రజిత తన కుటుంబాన్ని తన భర్త సప్పిడి రవిని కలిసి పొరమర్శించి ఆ దంపతులకు జన్మించిన పాపకు భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చి కుటుంబాన్ని ఓదార్చి తనకు తోచిన సహాయం కింద 5000 రూపాయలు అందించి బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసాగా నిలిచారు వారి కుటుంబానికి శాంతి కలగాలని ఆ భగవంతుని కోరారని తెలిపారు వీరితోపాటు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సప్పిడి మంతయ్య, మాజీ ఉపసర్పంచ్ లంగారిలక్ష్మయ్యా, కల్లూరి వెంకట్ , కాటేల రాజశేఖర్ జాజు వెంకటేష్,సప్పిడి సురేష్ లంగారి రామ్మూర్తి, రొక్కాలి అశోక్ ,సదవాలి ఆనంద్ పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డైనింగ్ బల్లల సౌకర్యం

### చెన్నారావుపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి



**చెన్నారావుపేట, జూలై 2 ( జనం సాక్షి):** విద్యార్థులకు డైనింగ్ బల్లల సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు చెన్నారావుపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం మధ్యాహ్నం భోజనం చేయడానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సౌజన్యంతో డైనింగ్ బల్లల సౌకర్యాన్ని ఏర్పాటు చేసి గురువారం ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసే సమయంలో ఈ డైనింగ్ బల్లలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇల్ల సూరయ్య, పూదోట అనిల్, మర్రి రాజు, కొర్పోజు మంజుల రాణి, కన్యాధార అనిల్ కుమార్, భూక్య క్రాంతి, మధ్యాహ్న భోజనం కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ




**దస్తూరాబాద్, జూలై 2 (జనంసాక్షి)::** స్థానిక పోలీస్ స్టేషన్ ను గురువారం ఎస్పీ జానకి షర్మిల ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ఎస్ఐ సాయి కుమార్ పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం సిబ్బంది ఎస్పీ కి గౌరవ వందనం చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో మొక్కలు నాటారు. తదుపరి పలు రికార్డులను పరిశీలించి, సీడీ ఫైల్స్ ని, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలన చేశారు. నేరాలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులను తక్షణమే స్పష్టంగా క్లియర్ చేయవలసిందిగా కోరారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు ఉన్నవారికి సమాచారం అందించి వెంటనే క్లియర్ చేయాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ సాయికుమార్ , కడం ఎస్ ఐ సాయికిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి

### మంత్రి సీతక్కపై హర్షం వ్యక్తం చేసిన గ్రామాల ప్రజలు



**గోవిందరావుపేట,జూలై (జనం సాక్షి):. 02.0726.** గురువారం రోజున గోవిందరావుపేట మండల కర్లపల్లి,చంద్రుతండా గ్రామాల్లో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క). నిలబెట్టుకున్నారు.తాగునీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న చంద్రుతండ, కర్లపల్లి. గ్రామాల్లో మంచి నీటి బోర్లను వేయించి గ్రామ ప్రజలకు ఊరట కల్పించారు.తాజాగా ఆ హామీని అమలు చేస్తూ రెండు గ్రామాల్లో మంచి నీటి బోర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.బోర్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో గ్రామాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను మరచిపోకుండా, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వెంటనే స్పందించిన మంత్రి సీతక్కకు మా హృదయపూర్వక కృతజ్ఞతలుఅని తెలిపారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి నియామకం

**గోవిందరావుపేట,జూలై. (జనం సాక్షి ). 02.07.26.** గురువారం రోజున గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మరోసారి తనపై విశ్వాసం ఉంచి కొనసాగిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి,నియామకానికి అండగా నిలిచి, ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్కకి, ఇంచార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ కి, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్‌కి, కృతజ్ఞతలు తెలియజేసినారు.నియామకం కోసం కృషి చేసిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్‌కి, ములుగు



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. అనంతరం మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ మీరు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ బలోపేతానికి, ప్రజా సంక్షేమానికి, గోవిందరావుపేట మండల అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా మాటిస్తున్నాను అని అన్నారు.

# హామీల తాత్సారం వల్లే పోరాటాలు

**గోవిందరావుపేట జూలై (జనం సాక్షి). 02.07.26.** ఉప్పల్ భగాయత్‌లో తెలంగాణ ఉద్యమకారుల కోసం చేపట్టిన భూ పోరాటం కార్యక్రమం లో చీఫ్ కల్వకుంట్ల కవితక్క ను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నట్టు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ములుగు జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి తెలిపారు.. ప్రభుత్వం 100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అధికారం లోకి వచ్చి రెండు న్నరేళ్లు గడచినా తాత్సారం చేయడం వల్లనే ఇలాంటి పోరాటాలు జరుగుతాయని, ఉద్యమకారుల పోరాటాలతో రాష్ట్రము వస్తే అధికారం చేపట్టి,పదవులు పొంది వారిని విస్మరించి కుర్చీలలో ఎలా కూర్చుంటారని నీలాదీశారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించడం వల్లనే అధికారం కోల్పోయిందని, ఇప్పటికైనా అన్ని పార్టీ లు ఉద్యమకారుల సంక్షేమం కోసం తమ విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ లతో కాకుండా మనసు పెట్టి



పరిష్కారం దిశగా అలోచించి కమిటీ లో ఒక అధికారి, ఒక జడ్జిని నియమించి పారదర్శకంగా ప్రక్రియ మొదలు పెట్టాలని, 6 నెలల్లో ఉద్యమకారులను గుర్తించి వారికిచ్చిన హామీలు అమలుపరచాలని కోరారు.. ఉద్యమకారులను సంక్షేమం కోసం ఎవరు పాటుపడితే ఆ ప్రభుత్వం నకు వారు అండగా ఉంటారని తెలిపారు..

# విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

### అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ, ప్రతినిధి (కాజీపేట) జూలై 2 (జనం సాక్షి) :** విద్యార్థుల్లో ఇంగ్లీష్, గణితంతో పాటు ఇతర సబ్జెక్టులలో ప్రాథమిక నైపుణ్యాలు పెంపొందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు. గురువారం కాజీపేట మండలం అమ్మవారిపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యా బోధన, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను పరిశీలించారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు వివరాలను ఉపాధ్యాయుడు రవీందర్‌ను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందాయా అని విద్యార్థులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక దశలోనే విద్యార్థులకు ఇంగ్లీష్, గణితంపై బలమైన పునాది ఏర్పడేలా బోధన సాగించాలని సూచించారు. ప్రతి విద్యార్థి అభ్యాస సామర్థ్యాన్ని నిరంతరం అంచనా వేస్తూ, వెనుకబడిన వారికి ప్రత్యేక శిక్షణ అందించాలని చెప్పారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు అనుకూలమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం అదే ప్రాంగణంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని



సందర్శించిన జిల్లా కలెక్టర్, చిన్నారుల హాజరు, అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన విద్యా, ఆటబొమ్మలను చూపిస్తూ "ఈ బొమ్మల గురించి మీకు తెలుసా?" అని చిన్నారులను ప్రశ్నించారు. చిన్నారులు ఉత్సాహంగా ఒక్కో బొమ్మ పేరును చెబుతూ స్పందించడంతో వారిని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కుంటాల సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ పునఃప్రారంభంపై దృష్టి

**కుంటాల, జూన్ 02 (జనం సాక్షి):** కుంటాల మండల కేంద్రంలో దీర్ఘకాలంగా మూతపడి ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ను పునఃప్రారంభించాలని స్థానిక సర్పంచ్ జక్కుల గజేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం జిల్లా కలెక్టర్తో పాటు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్యను, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని హాస్టల్ను తిరిగి ప్రారంభించాలని సర్పంచ్ తన వినతిలో పేర్కొన్నారు. విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి మరింత తోడ్పాటు అందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విజ్ఞప్తికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. హాస్టల్ పునఃప్రారంభానికి సంబంధించిన చర్యలు త్వరలోనే చేపట్టనున్నట్లు వారు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ హాస్టల్ పునఃప్రారంభం జరిగితే, మండలంలోని అనేక మంది విద్యార్థులకు ప్రయోజనం



చేకూరుతుందని, తద్వారా వారి విద్యాభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని భావిస్తున్నారు. సర్పంచ్ గజేందర్ చొరవతో ఈ అంశంపై అధికారులు దృష్టి సారించడం స్థానిక ప్రజల్లో చర్చనీయాంశమైంది. హాస్టల్ పునఃప్రారంభంపై అధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి అల్లోల

**లక్ష్మణ చందా, జులై 2 (జనం సాక్షి)** మండలంలోని కనకాపూర్ గ్రామంలో మొన్న జరిగిన వివాహ వేడుక సందర్భంగా మాజీ మంత్రి అల్లల ఇంద్రకరణ్ రెడ్డి అందుబాటులో లేకపోవడం వల్ల గురువారం రోజున నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు.గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేకల ముత్తన్న గారి మనుమడి మరియు మనుమరాలిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి,అల్లోల సురేందర్ రెడ్డి,బన్సాపెల్లి పీఏసీఎస్ చైర్మన్ రమణ రెడ్డి,కనకాపూర్ సర్పంచ్ సింగం రాజ్యలక్ష్మి-వెంకటరాజు, మాజీ సర్పంచ్ మేకల రాజేంధర్ యాదవ్,మేరు సంఘం జిల్లా ఆధ్యకులు సత్యనారాయణ,బోరిగాం సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి, పీఏ శ్రీనివాస్, ముజ్జి మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్,మేకల రాజేందర్,



రవి, శంకర్, రమేష్, ప్రమోద్, జనార్దన్, రాజాగౌడ్, మేగేష్ గౌడ్ , వంశీ యాదవ్ , రఘు యాదవ్ తదితరులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గిడ్డంగుల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాల పరిశీలన

**కుంటాల, జూన్ 02 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, హైదరాబాద్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, ఇతర అధికారులతో కలిసి కుంటాల మండలంలోని విట్టపూర్, పెంచికల్ పహాడ్ గ్రామాల్లో గోదాముల నిర్మాణానికి ఉద్దేశించిన ప్రభుత్వ స్థలాలను ఈరోజు పరిశీలించారు. పరిశీలించిన స్థలాలకు సంబంధించిన పూర్తి నివేదికను సంబంధిత ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్కు అందజేస్తామని శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. రైతుల సౌలభ్యం కోసం ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకు అవసరమైన గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ స్థల పరిశీలన చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కుంటాల తహసీల్దార్ ఆడే కమల్ సింగ్, విట్టపూర్ సర్పంచ్ సిందే లింగురామ్ పటేల్, పెంచికల్ పహాడ్ సర్పంచ్ కదం హిమ్మత్ రావు పటేల్, మండల గిర్దావర్ జి. రాజేశ్వర్,



గ్రామ పాలన అధికారి సాగర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**నల్లబెల్లి, జూలై 02 (జనంసాక్షి):** గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి బట్టు సాంబయ్య అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తెచ్చిన వీబీ గ్రామ జి చట్టాన్ని, లేబర్ కోడ్ ల అమలుకు రేవంత్ సర్కార్ పూనుకోవడం జాతీయ కాంగ్రెస్ పార్టీ విధానానికి వ్యతిరేకమని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను, వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు నష్టం చేసే వీబీ గ్రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పోరాడుతున్న విధానానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించాలని తెలిపారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కమిటీ నాయకులు పరికి కోర్నెల్, కడియాల క్రాంతి కుమార్, బీసీ హక్కుల సాధన సమితి నాయకుడు దిందు బాబు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా చెట్టుపల్లి వెంకటేశ్వర్లు నియామకం

### కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యమన్న నూతన సారథి

**మంగపేట జూలై02(జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా చెరుపల్లి గ్రామానికి చెందిన చెట్టుపల్లి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పార్టీ అధిష్ఠానం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధిష్ఠానానికి వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తన కుటుంబం తరతరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితమైందని, తన తల్లిదండ్రులు నడిచిన బాటలోనే తాను కూడా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. పార్టీ అధిష్ఠానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. మండల వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయడమే నా ముందున్న ప్రధాన లక్ష్యం ప్రతి కార్యకర్తను కలుపుకొని సమష్టి కృషితో ముందుకెళ్తాను. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అని అన్నాడు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క పార్టీ రాష్ట్ర అధిష్ఠానానికి, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనను గెలిపించేందుకు, ఈ స్థాయికి తీసుకువచ్చేందుకు సహకరించిన మండల స్థాయి నాయకులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియామకంపై మండలంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి

**ములుగు ప్రతినిధి, జూలై 02(జనంసాక్షి).** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం--2026 అమలు తీరును పరిశీలించేందుకు ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల నమోదు అధికారి కృష్ణవేణి గురువారం గోవిందరావుపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులతో మాట్లాడిన ఆమె, ఇంటింటి గణన కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా అందజేయాలని, ఫారాలు నింపే సమయంలో ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని సూచించారు. ఫారాల నింపే ప్రక్రియలో ఎలాంటి తప్పులు, సమాచారం లోపాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# చురుకుగా సాగుతున్న స్పెషల్ ఇంటెన్సు రివిజన్ ఓటర్ నమోదు ప్రక్రియ సందర్శిస్తున్న ఆర్ ఐ

**భీమిని జూలై 2 జనం సాక్షి.** జాతీయ ఎన్నికల కమిషన్ ఏర్పాటుచేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ నమోదు ప్రక్రియ మండలంలో చెరుకుగా సాగుతోంది. లక్మీపూర్ లో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను గురువారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి.కిషన్ రావు సందర్శించి పరిశీలించారు. గ్రామ పాలన అధికారులు ప్రతి గ్రామంలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన కల్పిస్తూ ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నారను చాలా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆ రైతు తెలిపారు. 2002 ఓటర్ లిస్టులో పేర్లు ఉన్నవాళ్లను వెరిఫికేషన్ చేస్తూ వారి పేర్లను తిరిగి ఓటర్ జాబితాలో నమోదు చేస్తున్నారు. 2002లో ఓటర్ లిస్టులో ఉంటే కొత్తగా నమోదు చేసుకోవడానికి అవకాశాన్ని కల్పించింది ప్రభుత్వం. ఈ ప్రక్రియలు ఎలాంటి తప్పులు దొర్లకుండా చాలా జాగ్రత్తగా ఓటర్ నమోదు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఇదే కాకుండా 18 సంవత్సరాలు నిండిన వాళ్లు కూడా కొత్తగా ఫామ్ సిక్స్ ద్వారా తమ ఓటును నమోదు చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఐ ఆర్ ఓటర్ నమోదు ప్రక్రియకు గ్రామాల్లోని ప్రజలు సహకరించాలని సూచించారు. ఆర్ ఐ వెంట గ్రామ పాలనాధికారి పరమేశ్వరి జూనియర్ అసిస్టెంట్ చిరంజీవి సిబ్బంది ఉన్నారు.



# మహిళా రైతులతో కలిసి వరి నాట్లు వేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి/దేవరుప్పుల జూలై 02 (జనంసాక్షి)** జనగామ జిల్లా.దేవరుప్పుల మండలం. మాదాపురం గ్రామంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మహిళా రైతులతో కలిసి వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మమేకమై వ్యవసాయ పనుల్లో పాల్గొన్నారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొన్న ఎమ్మెల్యే, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్. కాంగ్రెస్ పార్టీ మండల యూత్ పులిగిల్ల వెంకన్న యాదవ్. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఓటర్‌కి ఎన్యుమరేషన్ ఫారం అందజేయాలి

### కృష్ణవేణి జిల్లా ఎన్నికల అధికారి ఆర్డిఓ



**గోవిందరావుపేట. జూలై జనం సాక్షి. 02.07.26.** ప్రతి ఓటర్‌కి తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారం అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆర్డిఓ కృష్ణవేణి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పలు పోలింగ్ కేంద్రాలను కృష్ణవేణి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో మాట్లాడారు. ఇంటింటి గణన కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలను తప్పనిసరిగా అందజేయాలని, ఫారాలు నింపే సమయంలో ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని సూచించారు. ఫారాల నింపే ప్రక్రియలో ఎలాంటి తప్పులు, సమాచారం లోపాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తహసీల్దార్ సృజన్ కుమార్, ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో ఎస్ఐఆర్ ప్రత్యేక సర్వే కార్యక్రమం



**తాండూర్, జూలై 02(జనం సాక్షి )** తాండూర్ మండలంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయిలో ఓటరు జాబితా పరిశీలన, దరఖాస్తుల స్వీకరణ, పత్రాల ధృవీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుంచి అవసరమైన వివరాలు, ధ్రువపత్రాలను స్వీకరించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను చేపట్టారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ సూపర్వైజర్ ఆఫీసర్ తాండూర్ ఆర్ ఐ బి. పద్మజ, కంప్యూటర్ ఆపరేటర్ దాసరి మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. ఈసా, తాండూర్ యూత్ ప్రెసిడెంట్ పెట్టెం విష్ణుకళ్యాణ్, జిల్లా యూత్ సెక్రటరీ ఎండి. జుబేర్, బి ఎల్ ఓ లు విజయలక్ష్మి, సుజాత, బి ఎల్ ఎ అబ్దుల్ రెహమాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి తీర ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిళ



**దస్తూరాబాద్, జూలై 02 (జనంసాక్షి):** మండలంలోని గొడిసిర్యాల్ గ్రామ గోదావరి తీర ప్రాంతాన్ని గురువారం నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిళ సందర్శించి గోదావరి తీరప్రాంతాన్ని పరిశీలించిరని ఎస్ఐ సాయి కుమార్ తెలిపారు. వర్షాకాలంలో భారీ వర్షాల వల్ల వచ్చే వరద నీటి ప్రవాహం , తీర ప్రాంత గ్రామాల ప్రజలు, రైతులకు కలిగే నష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల వల్ల ప్రజలకు, రైతులకు జరిగిన నష్టాన్ని వివరించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ వర్షాకాలంలో వరదలు ఎప్పుడైన రావచ్చని గోదావరి నది తీర ప్రాంత గ్రామాల ప్రజలు , రైతులు , మరియు పశువుల కాపారులు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. అధికారులు కూడ ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పి శ్రీనివాస్, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ సాయి కిరణ్, సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిపై పెరుగుతున్న నమ్మకం

## పోలీస్, ఉపాధ్యాయుల పిల్లలే సాక్ష్యం




**మహబూబాబాద్,జూలై 02(జనం సాక్షి):** ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకుంటూ ఆదర్శంగా నిలుస్తోంది మహబూబాబాద్ ఎంపీపి బాలికల పాఠశాల . ప్రభుత్వ ఉద్యోగులైన పోలీస్ శాఖ కాన్స్టేబుల్ ఆనంద్ తమ ఇద్దరు కుమార్తెలైన ఆకాంక్ష, ప్రహర్షలను మరియు పాఠశాల ఉపాధ్యాయురాలైన చామంతి తమ ఇద్దరు పిల్లలైన నిషిత, కౌశిక్ లను తమ పాఠశాలలోనే చేర్పించడం తో ఈ విద్య సంవత్సరం విశేషంగా చెప్పుకుంటున్నారు. గతంలో ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపే వారు సైతం, ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ఉండటంతో తమ పిల్లల భవిష్యత్తుకు ఇదే సరైన వేదిక అని నమ్మి అడ్మిషన్ పొందుతున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, మా ఉపాధ్యాయుల కృషి ఫలితంగా తల్లిదండ్రుల్లో నమ్మకం పెరిగిందనీ. పోలీస్, టీచర్ల పిల్లలు మా బడిలో చేరడం మాకు గర్వకారణం అని అన్నారు. ఇది మిగితా తల్లిదండ్రులకు కూడా స్ఫూర్తినిస్తుంది అని తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య అందుతోంది. మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన బోధన ఇక్కడ ఉంది. నేను చెప్పే పాఠశాలపై నాకు పూర్తి నమ్మకం ఉంది. అందుకే నా పిల్లల భవిష్యత్తుకు ఇదే కరెక్ట్ అని నా కుమారుడు కౌశిక్,కుమార్తె నిషితను ఇక్కడే చేర్పించాను అని తెలిపారు. ఉపాధ్యాయులే తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో స్థానికంగా ప్రభుత్వ పాఠశాలపై విశ్వాసం మరింత పెరిగిందన్నారు. ప్రస్తుతం పాఠశాలలో 200 మంది విద్యార్థులు ఉన్నారని, ఇంకా అడ్మిషన్లు కొనసాగుతున్నాయన్నారు. ఉపాధ్యాయులు కిషన్, సత్యవతి, నాగముని, వరలక్ష్మి, లక్ష్మి,చామంతి, సృజన, నవీన ఉన్నారు.

# మరణించిన బాలిక కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం

## మాజీ మంత్రి అల్లోల



**లక్ష్మణ చందా, జూలై 2(జనం సాక్షి)** మండలంలోని కనకాపూర్ గ్రామంలో మొన్న మరణించిన ఆయోషా (08) కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపి హార్ధిక సహాయం రూ,,10 వేయిల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి,అల్లోల సురేందర్ రెడ్డి,బన్సాపెల్లి పీఏసీఎస్ చైర్మన్ రమణ రెడ్డి,కనకాపూర్ సర్పంచ్ సింగం రాజ్యలక్ష్మి-వెంకటరాజు,మాజీ సర్పంచ్ మేకల రాజేంధర్ యాదవ్,మేరు సంఘం జిల్లా ఆధ్యకులు సత్యనారాయణ,బోరిగాం సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి,పీఏ శ్రీనివాస్ ముజ్జి మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్,రవిశంకర్, రమేష్, ప్రమోద్, జనార్దన్, రాజాగౌడ్, నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 10 విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి




**నిర్మల్ టౌన్, జూలై02, (జనంసాక్షి )** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం వామపక్ష విద్యార్థి సంఘాలు (ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐపీఎస్‌యూ) సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో జులై 10న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చాయి. ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయడం, పాఠశాలలు--కళాశాలల్లో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ, విద్యాశాఖ మంత్రిని నియమించడం, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయడం వంటి డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరాయి. బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు మద్దతు ఇవ్వాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# పొలాల చుట్టూ కరెంట్ తీగలు పెడితే కేసులే

- ప్రాణనష్టం జరిగితే నేరపూరిత మానవహత్య కింద చర్యలు
- మందమర్రి ఎస్.ఐ. జి.నరేష్



**రామకృష్ణాపూర్, జులై 02(జనంసాక్షి):** అడవి జంతువుల నుంచి పంటలను రక్షించుకునేందుకు పంట పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మందమర్రి పట్టణ ఎస్సై జి. నరేష్ హెచ్చరించారు. ఇటీవల కొందరు రైతులు కోతులు, అడవి పందులు, నీలిగాళ్లు తదితర అడవి జంతువుల నుంచి పంటలను కాపాడుకునేందుకు నేరుగా విద్యుత్ లైన్ల నుంచి కరెంట్ తీసుకుని పొలాల చుట్టూ తీగలు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఇలాంటి అక్రమ విద్యుత్ తీగల వల్ల పొరపాటున రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు, ఇతరులు విద్యుత్ ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అక్రమ కరెంట్ తీగల కారణంగా ఎవరైనా మృతి చెందితే సంబంధిత భూ యజమాని లేదా కరెంట్ కనెక్షన్ ఏర్పాటు చేసిన వ్యక్తిపై నేరపూరిత మానవహత్య కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని స్పష్టం చేశారు. పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా పొలాల్లో తనిఖీలు నిర్వహిస్తారని, అక్రమ కనెక్షన్లు గుర్తిస్తే విద్యుత్ చట్టాల ప్రకారం భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా విధిస్తామని హెచ్చరించారు. అడవి జంతువుల నివారణకు ప్రభుత్వం అనుమతించిన తక్కువ వోల్టేజ్ సోలార్ ఫెన్సింగ్, నైలాన్ నెట్లు తదితర సురక్షిత పద్ధతులను మాత్రమే వినియోగించాలని రైతులకు సూచించారు. అక్రమ విద్యుత్ కనెక్షన్లపై సమాచారం తెలిసిన వారు వెంటనే మందమర్రి పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.

# ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలి

- ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న
- సిడి వ్యర్థాల సేకరణకు స్థలాన్ని వెంటనే గుర్తించాలి



**వరంగల్ ఎంజీఎం, జూలై 2(జనంసాక్షి):** గ్రేటర్ వరంగల్ నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణ ను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల నిర్వహణను పటిష్ఠంగా కొనసాగించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమిషనర్ పాల్గొని పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో బయోమైనింగ్ ప్రక్రియ పురోగతి, బయోమిథనైజేషన్ ప్లాంట్ల నిర్వహణ, వాటి పనితీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పారిశుద్ధ్య సేవల కోసం కొనుగోలు చేసిన వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ప్రతి వాహనానికి శాస్త్రీయంగా రూట్ మ్యాప్ రూపొందించి, ఎక్కడైనా చెత్త సేకరణ జరగని ప్రాంతాలు ఉంటే వాటిని గుర్తించి వెంటనే సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్వహణపై సమీక్షిస్తూ, 150 కేఎల్‌డీ సామర్థ్యంతో ఉన్న ప్లాంట్‌లో స్లడ్జింగ్, డీ-స్లడ్జింగ్ ప్రక్రియలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ప్లాంట్‌కు సంబంధించిన టెండర్ ప్రక్రియ ఏ దశలో ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు.నగరంలో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు ప్లాంట్లను ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో, వాటి సుకరణ కోసం నగరంలో నాలుగు స్థలాలను తక్షణమే గుర్తించాలని ఇన్‌చార్జి సిటీ ప్లానర్‌ను కమిషనర్ ఆదేశించారు.ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతి అంశాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేసి నగర పరిశుభ్రతను మరింత మెరుగుపర్చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

